



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఎన్టిఆర్ వర్ధంతి రోజున రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉంది : ఎమ్మెల్యే





**కావలి, జనవరి 18 ప్రభాతవార్త** టిడిపి వ్యవస్థాపక అద్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టిఆర్ వర్ధంతిరోజున తాను రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులోని ఎన్టిఆర్ విగ్రహ సమీపంలో ఏర్పాటుచేసిన భారీ రక్తదానశిబిరాన్ని శనివారం ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించారు. ఆయన రక్తదానంచేసి అందరిని రక్తదానం చేసేలా ప్రేరేపించారు. ఈ రక్తదాన శిబిరంలో 231 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే పేరుపేరునా పలకరించి అభినందనలు తెలిపారు. ఎన్టిఆర్ అభిమానులు, నందమూరి వంశాభిమానులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి రక్తదానం చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి పట్టణ అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతి బాబురావు, టిడిపి రాష్ట్రకార్యదర్శి మాజీ ఎఎంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర లీగల్‌సెల్ ఉపాద్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పోట్లూరు శ్రీనివాసులు, కావలి నియోజకవర్గ టిడిపి లీగల్‌సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరక్టర్ తటవర్తి వాసు, మొగిలి కల్లయ్య, మాజీ సోమశిల ప్రాజెక్టు ఛైర్మన్ కండ్లగుంట మధుబాబునాయుడు, సన్నిబోయిన నారాయణ, తిరివీధిప్రసాద్, దేవకుమార్ మాదిగ్, తుమ్మల కోటారెడ్డి, టిడిపి పట్టణ మహిళా అద్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.

## దేశంలోని సంక్షేమ పథకాలను నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ : ఎమ్మెల్యే



**ముత్తుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** దేశంలోని సంక్షేమ పథకాలను నాంది పలికిన నాయకుడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మనుబోలులోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డు, పింఛన్, పక్కా ఇల్లు లాంటి ఎన్నో పథకాలకు ఎన్టీఆర్ బ్రాండ్ అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏ జిల్లాకు లేని విధంగా నెల్లూరుకు 146 టీఎంసీల సామర్థ్యం కలిగిన సోమశిల, కండలేరు జలాశయాలు ఉండటం ఎన్టీఆర్ పుణ్యమే అని కొనియాడారు. ఈ జలాశయాల విషయంలో అప్పటి ఇరిగేషన్ మంత్రిగా ఎన్టీఆర్‌కు అత్యంత సన్నిహితులైన నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి కూడా కీలకపాత్ర పోషించారని తెలిపారు. భవిష్యత్ తరాలు కూడా ఎన్టీఆర్‌కు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

- పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిది
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** కందుకూరు మున్సిపాలిటీ చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్ది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ వద్ద గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలని మన ఇంటిని మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా పెట్టుకోవడమే మనం సమాజం అందిస్తున్న సేవా అని అన్నారు. నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ నేడు దేశం, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రదేశాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి నెల మూడో శనివారాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ రోజుగా ప్రకటించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత కోసం పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. జీవితంలో స్వచ్ఛతను ఒక అలవాటుగా మార్చుకోవాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. అనంతరం వారు మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గణపతి, పట్టణ ప్రణాళిక అధికారి సునీల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ చంద్రశేఖర్, బాలాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై దగ్ధమైన ఆర్టీసీ బస్సు

### 19 మంది ప్రయాణికులు సురక్షితం



**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు దగ్ధమైన సంఘటన శుక్రవారం వేకువజామున 3గంటల ప్రాంతంలో జరిగింది. తిరుపతి నుంచి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వెళ్తున్న ఏపీ 39 యూవై 8484 ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు 19 మంది ప్రయాణికులతో శుక్రవారం రాత్రి తిరుపతిలో బయలు దేరింది. ఉలవపాడు మండలం మన్నేటి కోట అడ్డరోడ్డు వద్ద టీ తాగేందుకు డ్రైవర్ బస్సును నిలిపారు. బస్సులో నుంచి ఒక మహిళ బస్సు దిగి వెనుకకు వచ్చింది. బస్సు వెనుక భాగంలో పొగలు రావడం గమణించి బస్సులోని ప్రయాణికులను పెద్దగా కేకలు వేస్తూ హెచ్చరించింది. బస్సు డ్రైవర్తో పాటు ప్రయాణికులు అలర్ట్ చెందేలోపు చూస్తు ఉండగానే కళ్లముందు ఉన్న పలంగా మంటలు బస్సుని కమ్మేశాయి. బస్సుల్లో నలుగురు వృద్ధులు కూడా ఉన్నారు. బస్సులోని ప్రయాణికులు అందిన వరకు వారి వస్తువులను తీసుకొని కిందకు దిగారు. బస్సు వెనుక, పక్కలన ఉన్న డిక్కిల్లోని వస్తువులను తీసుకుని అవకాశం లేకుండా మంటలు అలుముకున్నాయి. చూస్తుండగానే బస్సు మొత్తం మంటలు ఆక్రమించుకుని ఎగిసిపడ్డాయి. విషయం తెలియడంతో ఉలవపాడు ఎస్సై అంకమ్మ సిబ్బందితో సంఘటనా స్థలంకు చేరుకుని అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. హుటాహుటీన వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పారు. పూర్తిగా తలబడిన బస్సు అవశేషంగా మిగిలిపోయింది. సంఘటనలో చిక్కుకున్న ప్రయాణికులను మరో బస్సులో వారి గమ్యస్థానాలకు చేర్చినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం విజయవాడ, నెల్లూరు, కావలిఆర్టీసీ అధికారులు సంఘటనా స్థలంకు చేరుకుని బస్సులోని ప్రతి భాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. పూర్తిగా వైర్లు కాలిపోయినందున షార్ట్ సర్క్యూట్‌కి తగిన కారణంగా కనుక్కోలేకపోయామని ఆర్టీసీ ఎలక్ట్రికల్ మానిటరింగ్ ఉన్నతాధికారి నాగరాజు చెప్పారు. ఈ సంఘటనపై బస్సు యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.తృటిలో తప్పిన పెను ప్రమాదం.. టీ కోసమని డ్రైవర్ బస్సుని ఆపకుంటే మార్గమధ్యలోనే తమ ప్రాణాలు మంట లకు ఆహుతైపోయేవని ప్రయాణికులు ఆందోళన చెందారు. వెనుక భాగంలో ఏర్పడిన మంటలు ప్రయా ణంలో గాలి వేగానికి ఒక్క సారిగా బస్సుని ఆక్రమించేవని తప్పించుకుని మార్గం లేకుండా ప్రయాణికులు మొత్తం మంటల్లో చిక్కుకొని మరణించే వారని ఘటనా స్థలం చూసిన వారు చర్చించుకున్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శనివారం సాయంత్రానికి 1922 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.890 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2650, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 69.707 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సహకారం

- ప్రజలందరి దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నదె లక్ష్యం వేమిరెడ్డి
- ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ ,చేయించిన కమిషనర్ సూర్య తేజ
- 722 గ్రామ పంచాయతీలతో పాటు అన్ని మున్సిపల్ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛత దివస్ కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్










**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త - కలెక్టరేట్** స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు నగరంలోని వి ఆర్ సి సెంటర్ నుండి మద్రాస్ బస్టాండ్ మీదుగా గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ముందుండి ర్యాలీ ప్రారంభించగా, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు, వాకర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ వర్గాల ప్రజలు భారీగా పాల్గొన్నారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ ప్రజలందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 722 గ్రామ పంచాయతీలతో పాటు అన్ని మున్సిపల్ కేంద్రాల్లో స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛత దివస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతినెల మూడో శనివారం ప్రత్యేకంగా జరిగే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత పరిశుభ్రత అనేది కేవలం ఒక రోజుతో అయిపోయే కార్యక్రమం కాదని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ఉండాలన్నారు. మునిసిపల్, పంచాయతీ పారిశుద్ధ్య ఉద్యోగులు ప్రతిరోజూ వారి విధులు నిర్వహిస్తూనే ఉంటారని, అయితే సమాజంలోని అన్ని వర్గాలు మన ఇంటిని, మన ఊరిని, మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి నెలలో మూడో శనివారం నాడు ప్రత్యేకంగా కొన్ని గంటలు కేటాయిస్తే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరికీ అవగాహన కలిగే విధంగా, ప్రజలందరి భాగస్వామ్యం ఉండేలా మీడియా కూడా చొరవ చూపాలన్నారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు నిచ్చారని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రమాణాన్ని ప్రతి ఒక్కరూ ప్రాధాన్యతనిచ్చి పరిశుభ్రతను పాటించాలన్నారు. మన ఇంటి నుండి పరిశుభ్రతను ప్రారంభిస్తే, దానిని మన పిల్లలే ముందుకు తీసుకెళ్తారన్నారు. వచ్చే మార్చి 31 నాటికి జిల్లాలో ఏ ఒక్క మారుమూల గ్రామంలో కూడా బహిరంగ బహిర్భూమి లేకుండా చూడాలని, ఇది అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సిద్ధిస్తుందన్నారు.మన ఒంటిని, ఇంటిని, ఊరిని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కదలి వచ్చి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాకారానికి కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక నాయకులు కేతిరెడ్డి వినోద్ రెడ్డి, నూనె మల్లికార్జున యాదవ్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సేవకులుగా పనిచేయడం గర్వకారణం

- టీజీపీతో లక్షల ఎకరాలకు నీరు
- పేదలకు అన్నదానం
- వాడవాడలా ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు







**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం** నటరత్న, విశ్వవిఖ్యాత సార్వభౌముడు, తెలుగు సినీ రంగంలో ఏ పాత్రలోనైనా ఇట్టే ఇమిడి పోయిన రాజకీయాలలో తిరుగులేని మహోన్నత వ్యక్తిగా వెలుగొందిన దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పార్టీలో సేవకులుగా మేము పనిచేయడం ఎంతో గర్వకారణంగా ఉందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ అజీజ్‌లు అన్నారు. శనివారం నగరంలోని మినీ బైపాస్ రోడ్డులో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఏపీ వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ ,నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, నుడా ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, రాష్ట్ర వైద్యవిభాగం అధ్యక్షులు డాక్టర్ జడ్ శివప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్యలు పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్ అనే మూడు అక్షరాల తెలుగు జాతికి గర్వకారణమన్నారు. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టు కొన్ని లక్షల ఎకరాలకు నీరు అందిస్తుందన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా చంద్రబాబు సంక్షేమం అభివృద్ధి రెండింటిని సమంగా చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. తాతకు మించి ప్రజలకు సేవ చేయాలని నారా లోకేష్ ముందుకెళ్తున్నారని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీలో సేవకులుగా పనిచేయడం గర్వకారణం. ఎన్టీఆర్ నినాదమైన ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయంను అందరూ పాటించాలి. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి నందమూరి తారక రామారావు. రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్‌ను హేళన చేశారు. కానీ ఆయన రాజకీయ ముఖ చిత్రానే మార్చేశారు. ఆడ బిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు పేదలకు కూడు గుడ్డ నీరు వంటి సంస్కరణలు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ నవ్యాంధ్రప్రదేశ్‌లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారు. మామిడాల మధు, మైనుద్దిన్, ఎల్సీ రమణారెడ్డి, కొండూరు పాల్శెట్టి భూలక్ష్మి, రేవతి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, బ్రహ్మం గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

**నర్తకి సెంటర్లో :** నగరంలోని నర్తకి సెంటర్లో శనివారం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ఆల్ ఇండియా అభిమాన సంఘ అధ్యక్షులు, మాజీ మంత్రి తాళ్లపాక రమేష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ నటనలోనే కాకుండా రాజకీయాలలో కూడా తనదైన శైలిలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకువచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ అజీజ్, వీబీఆర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వర్ధంతి వేడుకలను నగర నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో ఆ డివిజన్లో అధ్యక్షులు, డివిజన్ ఛార్జీలు, క్లష్టర్ ఇన్‌ఛార్జీలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రతి నాయకుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి : ఎమ్మెల్యే





**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శాసనమండలి విప్ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ దివి శివరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని దన్యాసి మాలకొండయ్య హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుని వర్ధంతి కార్యక్రమంలో శాసనసభ్యునిగా పాల్గొనడం తన అదృష్టమని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్ పార్టీని, రాష్ట్రాన్ని దిగ్విజయంగా నడుపుతున్నారని వివరించారు. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదని, ఒక ప్రభంజనం అని అటు సినిరా రంగంలోనూ, ఇటు రాజకీయ రంగంలోనూ ఆయన నంబర్ వన్‌గా నిలిచారు. సినిమా రంగంలో అన్ని రకాల పాత్రలు పోషించి చిరస్థాయిగా నిలిచారని రాజకీయ రంగంలో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి రికార్డ్ సృష్టించారని పేర్కొన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో నన్ను శాసనసభ్యునిగా గెలిపించిన ప్రజలకు ఎప్పటికి రుణపడి ఉంటానని తెలిపారు. పార్టీ గెలుపు కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారికి ఎటువంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శాసనమండలి విప్, ఎమ్మెల్సీ, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో ఎప్పటికి చిరస్మనుడిగా నిలిచిపోయే నాయకుడు నందమూరి తారక రామారావు అని తెలిపారు. ఢిల్లీని గజగజలాడించడమే కాకుండా తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు నందమూరి తారక రామారావు అని, సంక్షేమానికి సరికొత్త అర్థాన్ని తీసుకొచ్చారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారని, ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులు అని చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని తెలియజేశారు. ప్రతి తెలుగువాడు గర్వంగా చెప్పుకునేలా పరిపాలనంది ంచి పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారం లోకి వచ్చి ఆనాటి భూ స్వామ్య వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, సామాన్యుడు రాజకీయాలకు వచ్చాడంటే అది ఎన్టీఆర్ చలవే అని తెలిపారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 260 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ నాయకులు, పార్లమెంట్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యుగపురుషుడు నందమూరికి నివాళి



**విజంమూరు, జనవరి18,ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్రంలో ధృవతారగా వెలుగొందిన యుగపురుషుడుగా ప్రఖ్యాతి చెందిన మాజీ ముఖ్యమంత్రి నందమూరితారక రామారావ్ 29వ వర్ధంతి వేడుకలను శనివారం వింజమూరులోని పాత బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, జిల్లా టిడిపి కార్యనిర్వాహకకార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మాజీమండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, యువ నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పులిచర్ల నారాయణరెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు బండారు సత్యనారాయణ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారకరామారావ్ సినీ రంగంలో వెలుగొంది తెలుగుజాతికి పరిచయం అవసరంలేని పేరని , ప్రపంచంలో ఏ మూలన ఉన్న తెలుగువారికి అన్న అనే పదం వినపడితే స్వర్గీయ తారకరామారావ్ గుర్తు వస్తాడన్నారు. 1982లో తెలుగుజాతి ఆత్మగౌరవం చాటేందుకు తెలుగుదేశంపార్టీని స్థాపించి కేవలం 9నెలల కాలంలోనే కాంగ్రెస్‌ను ఓడించి అధికారం చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి ఆయన ప్రభుత్వ పాలనలో ఎన్నో సంస్కరణలు చేపట్టారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సేవలు దగ్గరగా ఉండాలన్న ఉద్దేశంతో మాండలిక వ్యవస్థను తీసుకువచ్చిన మహనీయుడన్నారు. రేషన్ దుకాణాల ద్వారా జనతావస్త్రాలను సగం ధరలకే అందించిన అసామాన్యుడన్నారు. ఆయన ఆశయాలను నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుచ తప్పకుండా పాటిస్తూ ప్రజారంజక పాలన సాగిస్తున్నాడన్నారు. ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేసేందుకు శాసనసభ్యులు కాకర్ల సురేష్ సేవామూర్తిగాను, ఎమ్మెల్యేగాను ఎంతగానో కృషి చేస్తున్నాడన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, యువతకు ఉపాది లక్ష్యంగా పనిచేస్తున్నా రన్నారు. అన్న ఆశయాలను పాటించినప్పుడే ఆయనకు ఘన నివాళి అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు చల్లా శ్రీనివాసులు, మంచాల శ్రీనివాసులునాయుడు, గురజాల వాసునాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు,పాములపాటి మాల్యాద్రి, తిరుపతాచారి, బయపురెడ్డి రవిశంకర్, దాట్ల కృష్ణారెడ్డి, తేళ్ళ వెంకటేశ్వర్లు, ఏగినేని నాగేశ్వరరావ్, శ్రీనివాసులునాయుడు, నీలం పెరుమాళ్ళు, పెద్దేటి చెన్నయ్య, ఆరికొండ శ్రీనివాసులు , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ 29 వ వర్ధంతి వేడుకలు



**చేజర్ల జనవరి 18 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని పలు గ్రామాలలో నట విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల వెలుటూరు గ్రామంలో సోమశిల ప్రాజక్టు చైర్మన్ వేలూరు కేశవచౌదరి ఆద్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లెజెండర్ బ్లడ్‌డోనేషన్ క్యాంపు నిర్వహించారు. పలువురు రక్తదానం చేయడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఎన్‌టిఆర్ స్పూర్తిలో భాగంగా వస్త్రదానం పాఠశాల విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి, సోమశిల కాలువ 24 ఎల్ అద్యక్షులు ఉడతా హజరత్తయ్య, సోమవరపు హజరత్తయ్య, వావిలేరు గ్రామ సర్పంచ్ రాంబాబు, పాల్గోన్నారు. మండలకేంద్రమైన చేజర్లలలో తెలుగుదేశం నాయకులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు రావి పెంచలరెడ్డి, రావి లక్ష్మీ నరసారెడ్డి, ఆద్వర్యంలో నిర్వహించారు. అభిమానులకు పార్టీ కార్యకర్తలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రావి కృష్ణారెడ్డి, ఆరవ గోపిరెడ్డి తదితరులు పాల్గోన్నారు. కొలపనాయుడు పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీనాయకులు అచ్చాల నారాయణరెడ్డి ఆద్వర్యంలో ఎన్‌టిఆర్ 29వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు అచ్చాల సుబ్బారెడ్డి, విష్ణురెడ్డి,సాంబయ్య, తదితరులు పాల్గోన్నారు. ఆదూరుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీనాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో వర్ధంతి వేడుకలు నిర్వహించారు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గోన్నారు.

## సమాజంలో చెడుప్రభావాలనువిడిచి మంచిగా మెలగాలి

### ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా



**కావలి, జనవరి18 ప్రభాతవార్త :** సమాజంలో చెడుప్రభావాలను విడిచి మంచిగా మెలగాలని కావలి అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హా తెలిపారు. కావలి సబ్‌జైల్లో శనివారం ఏర్పాటుచేసిన న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి ముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడారు. ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇచ్చే ఉపాధిఅవకాశాలు ఉపయోగించుకుని సమాజంలో గౌరవంగా జీవితం గడపాలని తెలిపారు. పరివర్తనచెంది క్షణికావేశంలో తప్పులు చేయకూడదన్నారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీగల్‌ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, పిఎల్‌వి అశోక్, జైలు సూపరిండెంట్ చిన్నసుబ్బయ్య, లోక్‌అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి అధ్యక్షులను సన్మానించిన నాయకులు



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త :** రెండోసారి బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ వైఎస్ఆర్‌సిపి పార్టీ టౌన్ అధ్యక్షులుగా ఎంపికైన టంగుటూరు మల్లికార్జునరెడ్డిని, మండల అధ్యక్షులుగా ఎంపికైన చెర్లో సతీష్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పిడుగు మధు, పిడుగు తిరుమలేష్, ఉప్పులూరి హరికృష్ణ, దాచూరి ప్రభాకర్, నాయకులను పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.వారికి అబినందనలు తెలిపారు.

## కావలి ఎమ్మెల్యే దగుమాటిని కలిసిన విద్యాశాఖ అధికారులు



**కావలి, జనవరి18 ప్రభాతవార్త :** కావలి ముసునూరులోని ఎమ్మెల్యే దగుమాటి కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేను కావలి మండల విద్యాశాఖ అధికారి బి.గోవిందయ్య, దగదర్తి మండల విద్యాశాఖ అధికారి ఎం.భాస్కర్‌లు కలిశారు. ప్రభుత్వం 117 జీఓ ఉపసంహరణ, శాటిలైట్ పాఠశా లలు, ఫౌండేషన్ పాఠశాలలు, మోడల్‌ప్రైమరి పాఠశా లలు, బేసిక్ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నతపాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిన విషయాలపై ఎమ్మెల్యే దగుమాటికి వారు వివరించారు.

## మాలకొండలో 104 సంచారవైద్యసేవలు



**వలేటివారిపాలెం జనవరి 18, ప్రభాతవార్త :** 104సంచార వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలని స్దానిక ఏఎన్ఎం విజయకుమారి,అయ్యవారిపల్లె ఎంఎల్‌హెచ్‌పీ అనూషా ప్రజలకు సూచించారు.శనివారం మాలకొండలో స్దానిక వైద్యాధికారి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 104 సంచారవైద్యసేవలును నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండ భక్తులుతోపాటు స్దానికులు సైతం వైద్యసేవలు అందించారు. బీపీ,సుగర్, తలనొప్పి, ఒళ్లునొప్పులు తదితర వ్యాధులకు పరీక్షలు చేసి మందులు ఇచ్చారు.ఈ సందర్భంగా స్దానిక వారు మాట్లాడుతూ వైద్యశాలకు హాజరుకాలేనివారికి సంచార వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయన్నారు.అదేవిధంగా అయ్యావారిపల్లె సచివాలయంలో నిత్యం తాము అందుబాటులో ఉంటామని అనూషా తెలిపారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయించి కష్టనష్టాలకు గురికావొద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్స్ ఎం.చెన్నమ్మ,డి.వరలక్ష్మీతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మర్రిపాడులో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**మర్రిపాడు, జనవరి18,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ నాగేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో పలు కార్యాలయాల అధికారులు, ప్రజాప్రతినిధులతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయం నుంచి మర్రిపాడు ప్రధాన బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా నిర్వహించారు. అనంతరం మానవ హారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పరిశుభ్రమైన గ్రామాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల కేంద్రంలో స్వచ్ఛఆంధ్రస్వచ్ఛ దివస్‌కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పొదువు మహిళలచే పర్యావరణ పరిశుభ్రతపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా ఎంపిడిఓ నాగేశ్వరప్రసాద్ మాట్లాడుతూ మండల ప్రజలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మండల తహసిల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పొదుపుమహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**– జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పిలుపు**



**ముత్తుకూరు, జనవరి 18, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మండలంలోని పిడతా పోలూరు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో మొక్కలు నాటారు. ఇంకుడు గుంటలో రాళ్లు, ఇసుక వేసి సోక్ పిట్ పనులు ప్రారంభించారు. వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను పరిశీలించారు. గ్రామస్తులతో కలిసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కొంత సమయం కేటాయించి స్వచ్ఛతా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి మూడవ శనివారం అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, జిల్లాలో అందరూ భాగస్వాములు అయితే మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఇళ్లలో వాడిన నీరు పరిసరాలలో నిల్వ ఉండకుండా ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని సూచించారు .ఒక్కో ఇంకుడు గుంటకు 6000 ఖర్చు అవుతుందని ఉపాధి హామీ పథకం ద్వారా ఆసక్తి ఉన్నవారందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి మూడో శనివారం నాటికి అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి సోక్ పిట్ నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కు సూచించారు. వంటింట్లో వ్యర్థాలతో పైప్ కాంపోస్ట్ ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. స్మశాన వాటిక మెరక చేయించాలని, రైతులు పంట నిల్వ చేసుకునేందుకు గోడౌన్ నిర్మించాలని స్థానిక నాయకులు కలెక్టర్ ను కోరారు. 15 ఆర్థిక సంఘం నిధులు గ్రామాలకు విడుదల అయ్యాయని వాటితో అవసరమైన పనులు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామ ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో నాగమణి, గ్రామ సర్పంచ్ రాజ కుమారి, స్థానిక నాయకులు, శ్రీనివాస్ ,సురేష్ ,పెంచలయ్య, నాగిరెడ్డి , ఎంఆర్‌సి భాగ్యలక్ష్మి, పొదుపు సంఘాల మహిళలు, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ యుగానికి ఆద్యుడు ఎన్టీఆర్

**– పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి**



**ఇందుకూరుపేట, జనవరి 18, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట సంక్షేమ రంగానికి ఆద్యుడు ఎన్టీఆర్ అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి వర్యులు విశ్వవిఖ్యాత నటసార్వభైమ పద్మశ్రీ డాక్టర్ స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం శనివారం డేవిస్ పేట గిరిజన కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు నటుడిగా అద్భుతమైన పాత్రలు పోషించి విశ్వవిఖ్యాత నట సార్వభౌముడుగా ప్రజల గుండెట్లో చిరస్థాయిగా నిలిచి పోయారన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా ఆయన మన రాష్ట్రంలో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు ప్రవేశపెట్టారని అవి ఈ రోజు దేశమంతా అమలు అవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా పేదలకు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ సమకూర్చాలని తలంచి వారి కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా గృహాలు, సంగం ధరకే చీర, ధోవతి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా స్థానిక సంస్థలలో మహిళలకు, బీసీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి అనేక మంది మహిళలకు, బీసీలకు రాజకీయ భవిష్యత్తు ప్రసాదించారని ప్రస్తుతం దేశమంతా అమలవుతున్నాయని తెలిపారు. అదేవిధంగా జగదేవిపేటలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొత్తూరు బీసీ కాలనీలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మునగాల రంగారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, పొన్నెబోయిన చెంచు కిషోర్ యాదవ్, కొండూరు సుధాకర్‌రెడ్డి, అవ్వారు ఏడుకొండలు, కుదురు రాధాకృష్ణారెడ్డి, దొడ్ల మల్లిఖార్జున, పాల్గొన్నారు.

## కలిగిరిలో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి



**కలిగిరి జనవరి 18 ప్రభాతవార్త :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో కలిగి మండలంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసిన సేవలు అద్భుతమని మండల తెలుగుదేశం నాయకులు బిజ్జం వెంకటకృష్ణారెడ్డి కొనియాడారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్దానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంచిపెట్టి మొక్కలు నాటారు.

## బాలాజీనగర్ ఎస్‌ఐగా ఎం. పుల్లారెడ్డి



**నెల్లూరు క్రైమ్, జనవరి 18, ప్రబాతవార్త:** బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా ఎం. పుల్లారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన స్థానిక ఇన్‌స్పెక్టర్ కె. సాంబశివరావు, నగర డిఎస్పీ డి. శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుల్లారెడ్డి గతంలో నెల్లూరు జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్‌లలో పలు హోదాల్లో పనిచేశారు.

## పోలీస్‌స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్



**మర్రిపాడు, జనవరి18, ప్రభాతవార్త:** మర్రిపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసరావ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛదివస్‌కార్యక్రమాన్ని నిర్వహజంచారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం చెట్లకు పాదులు తీసి నీరుపోశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతినెలా 3వ శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంపై దృష్టిసారిస్తామన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాల్యాద్రిరెడ్డి విరాళం రూ.4లక్షలు



**వలేటివారిపాలెం జనవరి 18, ప్రభాతవార్త :** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారికి శనివారం బడే మాల్యాద్రి రెడ్డి అనే దాత (నాలుగు లక్షల ఒక్క రూపాయ) రూ.4,00,001లను విరాళంగా అందచేశారు.నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం రాచవారిపల్లె గ్రామానికి చెందిన మాల్యా ద్రిరెడ్డి (స్వర్గీయ సుదర్శనమ్మలు) అన్నప్రసాదాల నిర్వహణకు గానూ ఈ మొత్తంను ఆలయ డీసీ సాగరబాబుకు చెక్కురూపేణా అందచేశారు.ఈ మేరకు ఆలయ అధికారులు ప్రకటించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత



**ముత్తుకూరు, జనవరి 18, ప్రభాతవార్త** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని కృష్ణపట్నం పోర్టు, ముత్తుకూరు ఎస్ ఐలు శ్రీనివాసులు రెడ్డి, విశ్వనాథ్ రెడ్డిలు అన్నారు. జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కృష్ణాపట్నం సర్కిల్ సిఐ రవినాయక్ సారథ్యంలో శనివారం పోలీస్ స్టేషన్‌లలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎస్‌ఐలు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని ప్రతి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించాలని, రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆశయ సాధనలో భాగంగా జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమపరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పరిశుభ్రత విషయంలో అందరూ భాగస్వామ్యులు కావాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది రికార్డు రూములను శుభ్రపరిచారు.

## సీతారామపురంలో ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు



**సీతారామపురం జనవరి 18 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సీతారామపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి వేడుకలు మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ చేసిన సేవలను కొనియాడారు.తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన నేత ఎన్‌టిఆర్ ఆని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆద్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథకంలో నడుస్తుందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సీతారామపురం మండల పార్టీ కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు,మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి, సర్పంచ్ కొడవటి కంటి బాగ్యమ్మ,ఆదెయ్య నాయకులు వెంగలశెట్టి వెంకటేశ్వర్లు,చెన్నకేశవులు, పిడుగు రమేష్, నాగేష్,ఎడమ ప్రవీణ్,ఓబయ్య,పెద్దగౌస్ ,రాజశేకర్‌నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## మండలంలో ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి



**ఉదయగిరి, జనవరి 18, ప్రభాతవార్త :** ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సూచనలతో ఉదయగిరి మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆశాకిరణ్ పేదల పాలిటి పెన్నిది నందమూరి తారక రామారావు29వ వర్ధంతి వేడుకలు మండల నాయకత్వంలో ఘనంగా నిర్వహించారు. ఉదయగిరి పట్టణంలోని బస్టాండ్ సెంటర్లో మండల నాయకత్వంలో 17పంచాయతీల తెలుగుదేశం పాల్గొని ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. తెలుగువారి ఆత్మ గౌరవం నిలబెట్టిన నేత ఎన్టీఆర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో సంక్షేమంలో ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. ప్రజా సేవ అంకితభావంతో పని చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేషన నాయకత్వంలో ఉదయగిరి పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్‌లో భాగంగా అన్ని పనులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ చింతన బోయిన బయన్న యాదవ్, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, రాష్ట్ర నాయకులు చెంచల బాబు యాదవ్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు నల్లిపోగు నరసింహ, ఎస్సీ సెల్ నాయకులు రాజా గానుపెంట ఓబుల్‌రెడ్డి, సంధాని, శివకృష్ణ, రామ్‌మోహన్, జల్సా యాదవ్ వెంకటేశ్వర్ల నాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివస్ ర్యాలీని నిర్వహించిన కమీషనర్



**కావలి, జనవరి18 ప్రభాతవార్త :** కావలి పురపాలకసంఘ కార్యాలయం మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం కావలిలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ ర్యాలీని నిర్వహించారు. కావలి మున్సిపల్ కార్యాలయంనుండి పలువీధులమీదుగా ఉదయగిరి బ్రిడ్జిసెంటర్‌కు ఈ ర్యాలీ చేరుకుంది. ఈ సందర్భంగా స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్‌లపై కమీషనర్ శ్రావణ్‌కుమార్ ప్రజలకు అవగాహన కల్పించారు. కావలి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలన్నారు. పట్టణంలో ఎక్కడా చెత్తా, చెదారాలు కనపడకూడదన్నారు. స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛదివస్‌పై ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీని కమీషనర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పురపాలకసంఘ సిబ్బంది, అన్ని సచివాలయాల కార్యదర్శులు, ఎన్‌జిఓలు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు నివాళులర్పించిన "మన్నవ"



**కావలి, జనవరి18 ప్రభాతవార్త :** కావలి పెద్దపవని రోడ్డులోని తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర పూలమాలలువేసి నివాళులర్పించారు. శనివారం ఎన్‌టిఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన మాట్లాడారు. ఎన్‌టిఆర్ సినీనటుడుగా ఆయన చేసిన నటన, వేసిన వేషాలు తెలుగుప్రజలు ఎప్పటికి మర్చిపోలేరని కొనియాడారు. దేవుడు ఎలా ఉంటాడో తెలియదని కాని, ఎన్‌టిఆర్ వేసిన వేషధారణలో ఒక రాముడుని, ఒక కృష్ణుడిని చూసి తెలుగు ప్రజలు తరించారన్నారు. తెలుగుదేశంపార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకివచ్చి ఎన్‌టిఆర్ పేదవాడికి గూడు, కూడు, 2 రూపాయలకు కిలోబియ్యం వంటి సంక్షేమపథకాలకు ఆద్యుడయ్యారన్నారు. ఎన్‌టిఆర్ సేవలను గుర్తుచేస్తూ, తెలుగుదేశంపార్టీని ప్రజలకు చేరువచేస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడన్నారు. ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌లతోనే సాధ్యమవుతుందని మన్నవ రవిచంద్ర తెలిపారు. ఆయన వెంట టిడిపినేతలు పాల్గొన్నారు.

## సర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త –వైద్యం:** రోజు రోజుకి ఎక్కువవుతున్న గర్భాశయ ముఖద్వారపు(సర్వికల్) కాన్సర్‌పై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని రెడ్ క్రాష్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీ పేర్కొన్నారు. సర్వికల్ కేన్సర్ అవగాహన నెలను పురష్కరించుకుని శనివారం స్థానిక పొదలకూరు రోడ్డులోని క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో మహిళలకు ఉచిత సర్వికల్ క్యాన్సర్ స్క్రినింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన అవగాహన సదసూఉస్‌లో డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో గర్భసంచి ముఖద్వారపు క్యాన్సర్ రావడానికి 95 శాతం హెచ్‌పీవీ వైరస్ కారణమన్నారు. ఈ వైరస్ వల్ల యోనికాన్సర్, దొడ్డికి వెళ్లే పేగులో క్యాన్సర్, అంగం క్యాన్సర్‌లు కూడా వస్తున్నాయన్నారు. టీకాతో ఇలాంటి క్యాన్సర్లను అరికట్టవచ్చన్నారు. 9 సంవత్సరాలు పైబడిన ఆడ పిల్లలకు, 15 సంవత్సరాల లోపు మగ పిల్లలకు కూడా టీకాలు తీసుకోవడం ద్వారా ఈ క్యాన్సర్లను అరికట్టవచ్చన్నారు. వివాహిత స్త్రీలు సంవత్సరానికి ఒక దఫా లేదా కనీసం మూడు సంవత్సరాలకు ఒక దఫానైనా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు చేసుకుంటే రాబోయే క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తించి నయం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ గీతా ఉషశ్రీ, సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ ముత్తు, పెథాలజిస్ట్, డాక్టర్ నందిత, జనరల్ మేనేజర్ భక్తవత్సలరెడ్డి, పేషెంట్ కౌన్సిలర్ కన్యాకుమారి, ఎంసీ మెంబర్ విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ యుగానికి ఆద్యుడు దివంగత నేత ఎన్టీఆర్



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** సమాజమే దేవాలయం.. పేద ప్రజలే దేవుళ్లు అని భావించి దివంగత నేత , మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలం నేడు దేశానికి ఆదర్శంగా నిలిచాయని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. కోవూరులోని టీడీపీ కార్యాలయంలో శనివారం దివంగత నేత 29వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆయనే అన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేదల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేడు దేశమంతా అమలవుతున్నాయన్నారు. ముఖ్యంగా మొట్టమొదటి సారిగా మన రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అన్నారు. 42 సంవత్సరాల క్రితం ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన పథకాలు నేడు దేశమంతా అమలవుతున్నాయంటే ఆయన విజనరీ ఎటువంటిదో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు రాము, విజయ్, సత్యనారాయణరెడ్డి, శివకుమార్, మురళీకృష్ణారెడ్డి, రోశయ్య, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

## వలేటివారిపాలెంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



**వలేటివారిపాలెం జనవరి 18, ప్రభాతవార్త :** స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని స్దానిక ఎంపీడీవో కె.నరేంద్రదేవ్ అన్నారు.శనివారం వలేటివారిపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివస్ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఇందులో బాగంగా స్దానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మానవహారం,ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడపీవో ముఖ్యఅతిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల శుభ్రతకు ప్రతిరోజు ప్రతిఒక్కరూ కొంత సమయం కేటాయించాలని సూచించారు. తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని, పరిసరాలు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన ఆరోగ్యం లబిస్తుందని ఆయన అన్నారు. అనంతరం నిర్వహించిన ర్యాలీలో పచ్చదనమే ప్రకృతికి ధనమని, ప్లాస్టిక్ వాడొద్దని, రోడ్డుమీద వ్యర్థపదార్థాలను విసర్జించవద్దని సూచించారు. ఈమేరకు ర్యాలీలో నినాదాలు చేశారు.ప్రతిజ్ఞచేశారు.ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ రమేష్,సీనియర్ అసిస్టెంటు శ్రీనివాసులు,కార్యాలయ సిబ్బంది జరీనా,సుబ్బారావు,సచివాలయ సిబ్బందితోపాటు పలువురు ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## 20 నుంచి మండలంలో ఉచిత పశువైద్యశిబిరాలు



**ఇందుకూరుపేట, జనవరి 18, ప్రభాతవార్త :** ఇందుకూరుపేటలో డాక్టర్ మురళీకృష్ణ అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ ప్రాంతీయ పశువైద్యశాల ఆరోగ్య శిబిరాలు 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు మం డలంలోని అన్ని గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు, అవగా హన సదస్సు నిర్వహించబడును. ఈ శిబిరాల్లో పశువులకు ఉచితంగా చికిత్సలు, పశువు లకు, దూడలకు నట్టనివారణ మందు పంపిణీ పశు వులలో టీకాలు, గొర్రెలు, మేకలలో ఉచితంగా బొబ్బర్ వ్యాధి నివారణ టీకాలు సన్న జీవాలకు నట్టలనివారణ కార్యక్రమం, అవగాహన సదస్సులు నిర్వహించబడుతుందన్నారు. మండలంలోని పాడి రైతు లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## సుభానిని పరామర్శించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం :** గత కొద్దికాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న నాలుగో డివిజన్‌కి చెందిన వైసీపీ నాయకుడు సుభానిని, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి శనివారం నగరంలోని శ్రీహరి నగర్‌లో ఉన్న ఫైన్ ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సుభానితో మాట్లాడి ఆరోగ్య వివరాలను చంద్రశేఖర్‌రెడ్డి తెలుసుకొని ఆయనకి ధైర్యం చెప్పారు. అధైర్యపడవద్దని పార్టీ అండగా ఉంటుందని సుభానికి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెంట వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి నేతాజీ సుబ్బారెడ్డి, వైసీపీ జిల్లా యువజన అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున, వైసీపీ నాయకులు సందాని తదితరులు పాల్గొన్నారు.

## లోపాలున్న పిల్లలకు వైద్యం



**నెల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని స్థానిక దుర్గా మిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రి ఆవరణంలో ఉన్న బాల భవిత కేంద్రం(డిస్ట్రిక్ట్ ఆర్లీ, ఇంటర్వెన్షన్ సెంటర్) ద్వారా లోపాలున్న పిల్లలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ వంగల సుజాత తెలిపారు. శనివారం బాల భవిత కేంద్రంలో పుట్టుకతో గుండె సంబంధిత లోపాలున్న పలువురు చిన్నారు లకు చెన్నై అపోలో ఆసుపత్రి సౌజన్యంతో ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించిన డీఎంహె చ్ఓ మాట్లాడతూ పుట్టుకతో వచ్చే గ్రహణమొర్రి, గ్రహ ణ శూల, గుండె, నేత్ర, వినికిడి లోపం తదితర పలురకాల వ్యాధులతో పాటు సకాలంలో నడవలేని, మాటలు రాని పిల్లలకు ఇక్కడ స్పెషలిస్టు డాక్టర్ల ద్వారా ఉచిత వైద్యసేవలందించి వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారన్నారు. అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నట్లు తెలిపారు. 18 ఏళ్లలోపు పిల్లలు ఇక్కడ వైద్యం పొందవచ్చని అన్నారు. అత్యంత ఖరీదైన కాక్లియర్ ఇంప్లాంట్ లాంటి చికిత్సలు ఉచితంగా జరుగుతున్నాయన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైస్ పీడియాట్రిషియన్ డాక్టర్ సురేష్బాలు, బాల భవిత కోఆర్డినేటర్ డాక్టర్ యశ్వంత్, సెంటర్ మేనేజర్ జమీర్, పీపీయూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, పలువురు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ఆర్సీ కేంద్రం పరిశీలన అనంతరం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా పెద్దాసుపత్రి ఆవరణంలో 5 ఏళ్లలోపు పిల్లలకు నడుపబడుతున్న ఎన్ఆర్సీ ను డీఎంహెచ్ డాక్టర్ సుజాత పరిశీలించారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం, వసతులను తనిఖీ చేశారు. డాక్టర్లకు, సిబ్బందికి తగు సూచనలు అందజేశారు.

## ఆదూరుపల్లిలో స్వచ్ఛ దివస్



**చేజర్ల జనవరి 18 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఆదూరుపల్లి గ్రామ పంచాయితీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రోడ్లపైన ఉన్న చెత్తను ఎత్తి పరిశుభ్రంగా చేశారు. అలాగే ప్రజల కు స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై అవగాహన కల్పి ంచారు. ఈకార్యక్రమంలో విజపిఆర్‌డి రామయ్య,తెలుగుదేశం పార్టీనాయకులు చీర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దీపురంలో స్వచ్ఛంద్ర-స్వచ్ఛదివాస్ ర్యాలీ



**సంగం జనవరి 18 ప్రభాతవార్త :** సంగం మండలం సిద్దీపురం గ్రామంలో స్వచ్ఛంద్ర -స్వచ్ఛ దివాస్ ర్యాలీని పంచాయితీ సర్పంచ్, పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డి నేతృత్వ ంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ షాలెట్ పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికులు గ్రామంలో వీధులన్ని శుభ్రం చేస్తు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ షాలెట్ మాట్లాడుతు స్వచ్ఛంద్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే అందరు ఆరోగ్యంగా ఉంటారని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రేబాల పంచాయితీలో స్వచ్ఛదివస్ ర్యాలీ



**బుచ్చి జనవరి 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డి పాళెం మండలంలోని రేబాల గ్రామ పంచాయితీలో సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీ ఆద్వర్యంలో స్వచ్ఛఆంధ్ర,స్వచ్ఛదివస్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు. ర్యాలీ ప్రారంబోత్స వంలో మొదటగా ప్రతిజ్ఞ చేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో గ్రామ ప్రజలందరు సహకరించాలని సర్పంచ్ లఘుంతోటి బాగ్యలక్ష్మీకోరారు. అనంతరం మండలాధ్యక్షులు మన్నెపల్లి శ్రీనివాసులు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సహకారంతో రేబాల గ్రామాన్ని మరింత అభివృద్ది చేస్తామని చెప్పారు. గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తు దివస్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నవలాకుల తోటలో ఎన్టీఆర్ వర్ధంతి



**నెల్లూరు రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :** నెల్లూరు రూరల్ పరిధిలోని 1,2 వ డివిజన్ నాలుగో మైల్ సెంటర్‌లో దివంగత ఎన్టీఆర్ వర్ధంతిని ఇంచార్జ్ ఎం డీ జావీద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళుల ర్పించారు. పేద ప్రజల కోసం దివంగత ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 1,2 వ డివిజన్ తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో వచ్చి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జావీద్‌తో పాటు, జానకి రామయ్య, సుబ్బరామయ్య, శేషు, జనార్ధన్, బాబు షరీఫ్, తిరుమల, సర్దార్, కాజా వెంకటసుబ్బయ్య, మనీ, సీతయ్య, సురేష్, నరసింహ నాయుడు, ప్రసాద్ నాయుడు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారధ్యంలో దుప్పట్ల పంపిణీ



**విడవలూరు, జనవరి 18 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి సారధ్యంలో నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం మండల ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆలోచనతో ప్రజలకు ప్రజాసేవ చేయాలనే ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం జరిగిందని. అలాగే మరెన్నో పథకాలను కూడా ఇవ్వడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ శ్రీకరానికి సిద్ధం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు పాశం శ్రీహరి రెడ్డి, సత్య వోలు సత్యం రెడ్డి, దూది విజయ రాఘవన్, చెముకుల శ్రీనివాసులు, పున్నలూరు పురంధర్ రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, చలంచర్ల కామేశ్వరమ్మ, భవాని కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## అందరూ ఆరోగ్యంగా ఉండాలి జడ్పీ సీఈవో విద్యరమ



**విడవలూరు, జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని నెల్లూరు జెడ్పి సిఈఓ విద్యారమ పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో నగేష్ కుమారి, పలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సర్వ సాధారణంగా సర్వసభ సమావేశం



**కొడవలూరు, (విడవలూరు), జనవరి 18, ప్రభాతవార్త:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వ సాధారణంగా సర్వ సభ సమావేశం ఎంపిడిఓ సుబ్బా రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ గాలి జ్యోతి పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని అధికారులు అందుబాటులో ప్రజలకు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్దంతి



**జలదంకి, జనవరి18, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు శనివారం మండలకేంద్రమైన జలదంకిలో ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. మండలపార్టి అధ్యక్షుడు పులిగుంట మధుమోహన్‌రెడ్డి ఆద్వర్యంలో జరిగిన వర్ధంతిలో మండల నలుమూలలనుంచి విచ్చేసిన కూటమి నేతలు, ఎన్‌టిఆర్ అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగ వక్తలు ఎన్‌టిఆర్ సేవలను కొనియాడారు. సినీరంగంలో రారాజుగ వెలుగొంది ప్రజల గుండెల్లో చెరగనిముద్ర వేశారని శ్లాఘించారు. అనంతరం తెలుగుదేశంపార్టిని స్థాపించిన అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి పీటాన్ని అధిరోహించి చరిత్రసృష్టించారని అన్నారు. తన హయాంలో ఆంధ్రరాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపించి వేనోళ్ళకొనియాడబడ్డారని కీర్తించారు. పేదల అభ్యున్నతికి ఆయన పాటుపడినవిధం చరిత్రలో నిలిచిపోతుందని జయజయ ద్వానాలమధ్య విశదీకరించారు. జోహార్ ఎన్‌టిఆర్, జయహో నందమూరి వంశాంకురమ అంటు నినదిం చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సనియర్‌నాయకుడు వంటేరు జయచంద్రారెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, కరియావుల అప్పల నాయుడు, మునగాల తిరుమలరెడ్డి, దగ్గుమాటి మాల్యాద్రిరెడ్డి, పచ్చా పెంచల్‌నాయుడు, కంచర్ల వినోద నాయుడు, కూరపాటిమాలకొండారెడ్డి, బిజెపి నేతలు వడ్డే శ్రీనాద్‌రెడ్డి, ముడి కిషోర్‌రెడ్డి, జనసేన నేత తోట మురళి, వింతా సుబ్బారెడ్డి, దశరధరామానాయుడు, పులిగుంట మహేంద్రరెడ్డి, గంటా సుబ్బా నాయుడు, కూరపాటి దయాకర్‌రెడ్డి, ఏగూరి రఘు, జాజుల శివరామయ్య, నలమోతు చెంచునాయుడు, రావూరు ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో ముందుకు సాగాలి



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలానికి పీఎంఏవై 2 కింద 2.5 లక్షల వ్యయంతో గృహ నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హత కలిగిన వారం దరికీ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం గ్రామ రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లతో గృహ నిర్మాణాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రెవెన్యూ, హౌసింగ్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా తగు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానంగా మండలంలో ఈ పథకం కింద అర్హత కలిగిన వారిని గుర్తించి వారికి సంబంధించిన స్థలం పొజిషన్ సర్టిఫికెట్, ఇన్‌కమ్ సర్టిఫికెట్, కాస్ట్ సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పీఎంఏవై ఎన్‌టీఆర్ నగర్ కాలనీల్లో స్థలం మంజూరు అయి ఇప్పటివరకు నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి వారి వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసేలా చూడాలన్నారు. అర్హత కలిగిన వారికి ఇళ్లు ఇవ్వాలన్నదే ఈ పథకం యొక్క ప్రధాన ఆశయమన్నారు. ఈ సందర్భంగా లేఅవుట్ల వారీగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, గృహ నిర్మాణ శాఖ డీఈ వెంకటేశ్వర్లురెడ్డి, ఏఈ మాధవయ్య, డిప్యూటీ తహసీల్దార్ నాసర్, తదితరులు ఉన్నారు.

## వృద్ధులను తమవంతుగా ఆదరించాలి



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** వృద్ధాశ్రమంలో గడుపుతున్న వృద్ధులను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ ఆదరించాలని పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పార్వతి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ శనివారం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ఎంతో మానసిక సంతృప్తి ఉందన్నారు. అనంతరం 101 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ వై. విజయ, పార్టీ నేతలు అశోక్‌కుమార్, రవీంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, సాయిరెడ్డి, దాసరి మురళి, రవీంద్రరెడ్డి, నాటకరాణి వెంకట్, బాల రవి, కోవూరు నీటి సంఘం అధ్యక్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, వై. మదన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మెకానికల్ ఇంజనీరింగ్‌కు మంచి భవిష్యత్తు ఉంది



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు ఐటీ రంగాన్ని ఎంచుకోకుండా మెకానికల్ ఇంజనీరింగ్‌లో ఇతర కోర్ రంగాల పట్ల దృష్టి సారించాలని హైదరాబాద్‌కు చెందిన ప్యారీ కన్సల్టెన్సీ సర్వీసెస్ అధినేత గీతాంజలి కళాశాల పూర్వ విద్యార్థి మహమ్మద్ వల్లీవుల్లా తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ద్వితీయ , తృతీయ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో ట్రేడింగ్ వెల్ఫేర్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మెకానికల్ ఇంజనీరింగ్ రంగం క్రమంగా పుంజుకుంటుందని, విద్యార్థులకు చక్కని ఉపాధి అవకాశాలు సమీప భవిష్యత్తులో లభిస్తాయన్నారు. విద్యార్థులు వ్యవస్థాపక రంగంపై కూడా దృష్టి పెట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. పద్మ శ్రావ్య పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వై. మురళీకృష్ణ వ్యవహరించారు.

## ఆరోగ్యవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడమే స్వచ్ఛ దివాస్ ఉద్దేశం



**వింజమూరు, జనవరి18, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని ఆరోగ్యవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడమే స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ముఖ్య ఉద్దేశమని ఎంపిడిఓ శ్రీనివాసులురెడ్డి పేర్కొనారు. శనివారం మండలంలోని 12పంచా యతీల్లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. వింజమూరులో సర్పంచ్ నల్లగొండ్ల సృజన అధ్యక్షతన జరిగిన స్వచ్ఛదివస్ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో పరిసరాల పరిరక్షణ ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ , పర్యావరణంపై కాలుష్యం తగ్గించాల్సిన అవసరం ఎంతై నా ఉందన్నారు. రాష్ట్రానికి పర్యాటకులు, యా త్రికులు, పెట్టుబడిదారులను ఆకర్షించేలా ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ప్రతినెలా 3వ శనివారం స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రతినెలా ఒక్కో అంశం వంతున కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పారిశుధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆలోచనలకు భాగస్వాములు కావాలన్నారు. ఈసందర్భంగా మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి మాట్లాడుతూ వింజమూరు మేజర్ పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచాలని, పారిశుధ్య కార్మికులతో సచివాలయం, వార్డుల వారీగా విధుల విభజన చేపట్టి వారి పనిని పర్యవేక్షించాలన్నారు. అప్పుడే పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దబడుతుందన్నారు. ఇంటింటి నుంచి నూరుశాతం చెత్తసేకరణ చేపట్టి తడిపొడి చెత్తను వేరుచేసి ఘన గర్ధాలను శాస్త్రీయంగా ప్రాసెస్ చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుండి బంగ్లా సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. రోడ్డుకిరువైపులా ఉన్న దుకాణాదారులకు రోడ్డుపై చెత్తను వేయరాదని, తడిపొడి చెత్తను వేరువేరుగా వేసి పంచాయతీ వాహనం వచ్చినప్పుడు అందించాలన్నారు. అనంతరం మానవహారం నిర్వహించి స్వచ్ఛ దివాస్-స్వచ్ఛ ఆంధ్ర నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి గోపి శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుజాత,షకీల , పంచాయతీ కార్యదర్శి శివకుమార్, జూనియర్ అసిస్టెంట్ జి.శ్రీనివాసులు, నాయ కులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి, చల్లా శ్రీనివాసులు, మంచాల శ్రీనివాసులునాయుడు, దాట్ల కృష్ణారెడ్డి, బండారు సత్యనారాయణ, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘననివాళులర్పించిన నాయకులు



**సైదాపురం, జనవరి 18, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రమైన సైదాపురంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, అమ్మినేని సుబ్రహ్మణ్యంనాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, రమణయ్య నాయుడు, శ్రీనివాసులునాయుడు, కృష్ణమనాయుడు, దయాకర్‌రెడ్డి, రాఘవరెడ్డి, సురేంద్ర, కోటయ్య, కిరణ్‌కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర పై అవగాహన ర్యాలీ



**సైదాపురం, జనవరి 18, ప్రభాతవార్త :** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ పురు షొత్తం శివకుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన సైదాపురంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది, వెలుగు సిబ్బంది మానవహారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చంద్ర శేఖర్, ఏపీవో చంద్రయ్య, ఈవోపీఆర్డీ రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద్రాదివస్ ర్యాలీ



**బిట్రగుంట జనవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లో శనివారం స్వచ్ఛంద్రదివస్ ర్యాలీ నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలలో అవగాహన కల్గిం చేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఎంపి డిఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ ర్యాలీ లో ఈ ఓపి ఆర్డి నాయూమ్, మాజీ ఎంపిటిసిలు పి. సుధాకర్, చిలకపాటి వెంకటేశ్వర్లు,విశ్వనాధరావు పేట మాజీ ఉపసర్పంచ్ ఎల్. సుదీర్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బోగోలు లో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**బిట్రగుంట జనవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు లో శనివారం టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 29వ వర్ధంతి కార్యక్రమాన్ని మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నేతలు ఘన ంగా పూలమాలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని కాపాడిన మహనీయుడుగా ఎన్టీఆర్ నికొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఎం నాగేశ్వరరావు ఎల్ సుదీర్ బాబు, మాజీ ఎంపీటీసీలు చిలకపాటి వెంకటేశ్వర్లు,పిన్ని బోయిన సుధాకర్ రావు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ చంద్రమౌళి నగర్ గిరిజన కాలనీలో ఉన్న దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ సీనియర్ నాయకులు డి. శ్రీనివాసులు నాయుడు, విన్నకోట రాకీ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళుల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు నేడు భారతదేశమంతా అమలవుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఫిరోజ్, లోక్‌సాయి, తదితరులు ఉన్నారు.

## సమిష్టి కృషితో ముందుకు సాగాలి



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రం చేసుకునే బాధ్యత సమిష్టిగా ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబా అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం తహసీల్దార్ కార్యాలయ ప్రాంగ ణాన్ని ఆయన స్వయంగా చీపురు కట్ట చేబూని ఉద్యోగులతో కలిసి శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాసర్, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ అధికారులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**కోవూరు జనవరి 18 ప్రభాతవార్త :** తెలుగు వారి ఆరాధ్య దైవం అయిన దివంగత నేత ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల్లో నూతన చైతన్యం తెచ్చారని మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీ ప్రాంతంలో గురువారం ఆ మహనీయుని 29 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహనీయుడు ప్రవేశపెట్టిన పథకాలు నేడు భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో అమలవుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీకి వ్యవస్థాపక అధ్యక్షుడైన ఆ మహనీయుని పాలన స్వర్ణయుగంగా ఉండేదన్నారు. అప్పట్లో ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కరణాలు మున్సీ వ్యవస్థను రద్దు చేసి రెవెన్యూ వ్యవస్థలో కీలక మార్పు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో చంద్ర బాబు నాయుడు ముందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. 40 సంవత్సరాలఅనుభవం వున్న నారా చంద్రబాబు నాయు డు ముఖ్య మంత్రి కావడం రాష్ట్ర ప్రజల అదృష్టమన్నారు. ముఖ్యమంత్రిఎప్పుడు డిల్లీ పర్యటనకు వెళ్లినా రాష్ట్ర అభివృ ద్ధికే తపన పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. విజయ, కోవూరు నీటి సంఘం అధ్య క్షుడు అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, పార్టీ నేతలు అశోక్‌కుమార్, పిచ్చిక మధుసూ దన్‌రావు, మాజీ ఎంపీపీ వెంకటరమణమ్మ, ఆత్మ మాజీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్ రెడ్డి, సాయిరెడ్డి, దాసరి మురళి , రవీంద్రరెడ్డి,, వెంకటేశ్వర్లు, బాలరవి, నాటకరాణి వెంకట్, హరి, గోవిం దు, రవీంద్రరెడ్డి, వెంకటేశ్వర్లు, వై. మదన్‌రెడ్డి, జనసేన పార్టీ నాయకులు్డి,అల్తాఫ్, బీజేపీ నాయకులు సుబ్బారావు, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## వైసిపికి రాంరాంచెప్పి టిడిపిలో చేరిన తలపనేని



**కావలి, జనవరి18 ప్రభాతవార్త :** కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ముఖ్య అనుచరుడు, కావలి పట్టణ 31వ వార్డు వైసిపి ఇన్‌చార్జి తలపనేని ప్రభాకర్‌నాయుడు వైసిపికి రాంరాం చెప్పారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమంలో శనివారం తలపనేని ప్రభాకర్‌నాయుడు టిడిపి తీర్థం పుచ్చుకు న్నారు. కావలి వైకుంతపురంలో జరిగిన ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకల్లో తలపనేనికి ఎమ్మెల్యే దగుమాటి టిడిపిపార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తలపనేని ప్రభాకర్‌నాయుడు వైసిపిని వీడి టిడిపిలోకి చేరడంతో ఆ ప్రాంతంలో చర్చనీయాంశమైంది.

